# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక



**తిరుపతి నెల్లూరు**



బుధవారం మార్చి 13 2024 పేజీలు : 8








ఇంటింటి ప్రచారంలో...
విజయశ్రీ కి జనం బ్రహ్మరథం

# నెలవల విజయశ్రీని ఆశీర్వదించండి

- మాజీ ఎంపీ నెలవలసుబ్రహ్మణ్యం
- మీ ఆశీర్వాదమే.. నాకు కొండంత అండ
- తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ నెలవల విజయశ్రీ
- ప్రచారంలోబుల్లెట్ల దూసుకుపోతున్నడాక్టర్ నెలవల విజయశ్రీ
- కురుగొండలో భారీ స్థాయిలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన తెదేపా అభ్యర్థి విజయ శ్రీ.
- ఘనస్వాగతం పలికిన నాయకులు కార్యకర్తలు
- అవకాశం ఇస్తే.. ఓజిలి మండలాన్ని నిఅభివృద్ధి చేసి చూపిస్తా అంటూ ప్రజలకు భరోసా : తెదేపా అభ్యర్థి విజయ శ్రీ

2





2

# వైసీపీ సినిమా... అయిపోయింది

- మీకోసం, రాష్ట్రం కోసం కష్టపడండి..
- సంపద సృష్టించే సామర్థ్యం టీడీపీది..
- దోచుకునే నైజం వైసీపీది
- అవినీతిని, రౌడీయిజాన్ని పెంచింది జగనే..
- పాశిం సునీల్ కుమార్ ధ్వజం





# ఊచలు.. లెక్కపెట్టిస్తాం !

- ఇరిగేషన్ శాఖలో భారీ కుంభకోణం
- అధికారంలోకి రాగానే తప్పు చేసిన వారిని వదిలిపెట్టబోం
- మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ హెచ్చరిక
- ఒకే పని పేరుతో మూడు, నాలుగు సార్లు బిల్లులు
- పనులు చేయకుండానే వందల కోట్ల ప్రజల సొత్తు స్వాహా
- ఒక్క సర్వేపల్లి నియోజకవర్గంలోనే రూ.300 కోట్లకు పైగా స్కామ్
- మంత్రి కాకాణి బినామీలైన శ్రీధర్, నిరంజన్ రెడ్డిల పేరుతో బిల్లుల డ్రా
- ఐరన్ షట్టర్ల పేరిట ఏటా బిల్లులు చేసుకున్న వైనం



**పనులు చేయకుండానే వందల కోట్లు దోచిపెట్టిన అధికార యంత్రాంగం**

3

ప్రజాప్రశ్న బుధవారం 13 మార్చి 2024

# నెలవల విజయశ్రీ ని ఆశీర్వదించండి



- అభివృద్ధి, పథకాలు, మ్యానిఫెస్టోను వివరిస్తూ ముమ్మరంగా ప్రచారం
- ఇంటింటి ప్రచారంలో నెలవల విజయశ్రీ కి జనం బ్రహ్మారధం
- యువతకు భవితనవుతా... అభివృద్ధికి వారధిగా నిలుస్తా అంటూ యువతకు భరోసా
- మీరే ఒక దళమై, బలమై నా నన్ను నడిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా అంటూ ప్రజలకు పిలుపు

**ఓజిలి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** తొలిరోజు ప్రచారంలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ నెలవల విజయశ్రీ ప్రత్యర్థులకు అందనంతగా బుల్లెట్ల దూసుకెళు న్నారు.ఓజిలి మండలంలోని కురుగొండ గ్రామంలో మంగళవారం నాడు సూళ్లూరుపేట తెదేపా అభ్యర్థి నెలవల విజయశ్రీ ఓజిలి మండల తెదేపా అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.సూళ్లూరుపేట తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ నెలవల విజయశ్రీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎంపీ నెలవలసుబ్రహ్మణ్యం ప్రజలను కోరారు.నేను మీ బిడ్డను.. ఆశీర్వదించండి 'నేను పేదింటి బిడ్డను... మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు దీవెనలతో మా తండ్రి మాజీ ఎంపీ నెలవలసుబ్రహ్మణ్యం ఆశీర్వాదంతో ప్రజల ఆశీర్వాదంతో నిరంతరం ప్రజాసేవే ధ్యేయంగా సూళ్లూరుపేట నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా మీ బిడ్డగా, మీ మీ చెల్లిగా, మీ అక్కగా,మీ కుటుంబంలో ఒక్కరి గా మీ ఆశీర్వాదం కోసం వస్తున్నా...అంటూ మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం కూతురు సులూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ నెలవల విజయశ్రీ తొలిరోజు ఓజిలి మండలంలోని కురుగొండ గ్రామంలో మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు ఆధ్వర్యంలో ప్రచారంలో బుల్లెట్ల దూసుకుపోయింది. తొలి రోజు ప్రచారం ప్రారంభించిన వేళ వందలాదిగా ప్రజలు నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పెద్ద సంఖ్యలో ప్రచారంలోపాల్గొన్నారు. ఆమెకు నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలుకుతూ మంగళ వాయిద్యాలతో కర్పూర హారతులతో, బాణాసంచ పేల్చితు పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ సైకో పాలనలో నలిగిపోతున్న సకల జనుల సమస్యలను వినిపించే గొంతుకనవుతాను. మీ అందరి కోసం వస్తున్న నన్ను ఆశీర్వదించి, ఆదరించండి అంటూ ప్రజలకు పిలుపునిచ్చారు.గ్రామంలో పలు సమస్యలు తమ దృష్టికి వచ్చాయని వాటిని అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి గెలిపించి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. జగన్ ప్రభుత్వ తుగ్లక్ నిర్ణయాలతో విద్య, వైద్య ఆరోగ్య వ్యవస్థలు అస్తవ్యస్తమయ్యాయని, అరాచక ప్రభుత్వంతో పోరాడేందుకు, ప్రజా సమస్యల పరిష్కారానికి వారి ముందుకు వస్తున్నానని తెలిపారు. 'మీ సమస్యల పరిష్కారానికి, అరాచక సర్కారుతో పోరాడటానికి సారథిగా వస్తున్నాను. యువతకు భవితను అవుతాను. అభివృద్ధికి వారధిగా నిలుస్తాను. రైతన్నను రాజుగా చూసుకొనేవరకూ విశ్రమించను. ఆడబిడ్డలకు రక్షణ అవుతాను. అవ్వాతాతలకు మీ మనమరాలినై నై బాగోగులు చూస్తాను. మీరే ఒక దళమై... బలమై నా నా వెంట ఉండి నడిపించండి' అని సూళ్లూరుపేట నియోజకవర్గాన్ని, ఓజిలి మండలనీ అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆమె ప్రజలను కోరారు.

– మాజీ ఎంపీ నెలవలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ

రాబోయే ఎన్నికల్లో భారీ ఓటమితో వైసిపి పార్టీ ప్రజాక్షేత్రం లో వైసిపి ప్రభుత్వం సైకో సీఎం జగన్ మోహన్ నుండి తుడిచిపెట్టుకు పోయేలా బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ని మెజార్టీతో గెలిపించుకుంటామని సూళ్లూరుపేట నియోజకవర్గాన్ని, ఓజిలి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకుంటామని వారు తెలిపారు..రాష్ట్రంలో జగన్ రెడ్డి అరాచక పాలనను వ్యతిరేకిస్తూ, రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు ప్రజలు సిద్ధమయ్యారని అన్నారు. అవినీతి అక్రమాలతో నిండిపోయిన అసమర్ధ, అహంకార వైసిపి పాలనతో విసిగిపోయిన వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు స్వచ్ఛందంగా టిడిపిలో చేరుతున్నారని తెలిపారు. టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధిని గుర్తు తెచ్చుకున్న ప్రజలు టిడిపికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నారని వివరించారు.

మీ ఆశీర్వాదమే నా బిడ్డ తెలుగుదేశం పార్టీ డాక్టర్ నెలవల విజయశ్రీ మీరే కొండంత అండగా నిలవాలనిఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజలందరి దీవెనలతో సూళ్లూరుపేట నియోజకవర్గంలో పసుపు జెండానే ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మాజీ ఏఎంసీ చైర్మన్ ఎస్. విజ యభాస్కరరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి సుధాకరరెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు పేరంశెట్టి శ్రీరామ్ ప్రసాద్, నాయుడుపేట పురపాలక సంఘం వైస్చైర్మన్ రఫీ, సూళ్లూరుపేట పట్టణాధ్యక్షులు ఆకుతోట రమేష్, ఓజిలి మండల పార్టీ అధ్యక్షులు విజయకుమార్ నాయుడు, గూడూరు సుధీర్ రెడ్డి, మురళీకృష్ణారెడ్డి, బొమ్మన శ్రీదర్, మాట్లాడుతూ ఎన్నికల తెలుగుదేశం పార్టీని అత్యధికంగా గెలిపించుకుంటామని సీఎంగా చంద్రబాబు నాయుడు రావడం ఖాయం అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజలు నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పెద్ద ఎత్తున సంపూర్ణ మద్దతు పలకడం అద్భుతమైన అనుభూతినిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో

మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యం, ఆయన సతిమణి నెలవల అమృత సరళ, పార్ధసారథి,నాయకులు విజయభాస్కర్ రెడ్డి,786 రఫీ, దార్ల రాజేంద్ర,

మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు, ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులురెడ్డి, తిరుపతి పార్లమెంట్ బిసి సెల్ కార్యవర్గ సభ్యులు తే తేదేపా సీనియర్ నాయకులు పాడి వెంకటసుబ్బయ్య, తిరుపతి జిల్లా ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ ఖలీల్ భాషా,మండల కార్యదర్శి దాసరి నిరంజన్, ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాసులు,డి సి రెడ్డి , గెడి రవి రెడ్డి,గెడి శ్రీనివాసులురెడ్డి, నరేంద్ర రెడ్డి,అల్లా బక్షు ,పురుషోత్తం రాజు, కోటి, నాగయ్య, సుబ్రహ్మణ్యం రాజు, అర్జున్ రాజు, వేణు,తేదెపా నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వైసీపీ సినిమా అయిపోయింది

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ఇక మిగిలింది కొద్దిరోజులే. వైసీపీ సినిమా అయిపోతుంది. ఈలోపు యువత ఇంట్లో ఉండొద్దు. మీకోసం, రాష్ట్ర భవిష్యత్తు కోసం ఈ కొద్ది రోజులు కష్టపడండి. మీ జీవితాల్లో వెలుగుతేస్తాడని



రాష్ట్రం బాగుపడుతుందని' తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర భవిష్యత్‌ను, ప్రజల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకొని జరగబోయే సార్వత్రిక ఎన్నికల కురుక్షేత్రంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా పోటీ చేయనుందని గూడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ చెప్పారు. మంగళవారం గూడూరు రూరల్ పరిధిలో వెందోడు పంచాయతీ లో నిర్వహించిన శంఖారావం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.అరాచక వైసీపీ ప్రభుత్వాన్ని గద్దెదించి కూటమి ఎన్నికల్లో విజయ దుదింభి మోగిస్తుందని జోస్యం చెప్పారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత మహాశక్తి పథకం ద్వారా ఆడబిడ్డ నిధి కింద 18 నుంచి 59 ఏళ్ల వరకు ఇంట్లో ఎంతమంది ఉన్నా ఒక్కొక్కరికీ నెలకు రూ.1500 చెల్లిస్తామన్నారు.ఒక్కో మహిళకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తామని హామీ ఇచ్చారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు సౌకర్యం ఉంటుందన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే పింఛన్‌ను రూ.3వేలు నుంచి రూ. 4వేలకు పెంచుతామని హామీ ఇచ్చారు. ఈ ఐదేళ్లలో తాము వేసిన రోడ్ల పక్కన ఒక్క సైడుకాలువ కూడా కట్టించలేదని అసమర్ధ ప్రభుత్వం వైసీపీదని ఆగ్రహం వ్యక్తం చేశారు.శంఖారావం – సూపర్ 6 పథకాలు ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో బాగంగా .గూడూరు రూరల్ మండల పార్టీ అధ్యక్షులు కొండూరు వెంకటేశ్వర్లురాజుఆధ్వర్యంలో.వెందోడు పంచాయతీ నందు స్థానిక నాయకులు సిహెచ్ .రవికుమార్ రెడ్డి, కె.మధురెడ్డి, బొజ్జ భాస్కర్,రాదయ్య ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా.ప్రజలను కలసి రాష్ట్ర ప్రభుత్వ ఆరాచక పాలన గురించి ప్రజలకు వివరించారు.

బాబు సూపర్ 6 పథకాలు గురించి,వెంకటేశ్వర స్వామి దేవాలయం మాజీ ఛైర్మెన్ కనుమూరు హరిశచంద్ర రెడ్డి తో కలసి ప్రజలకు వివరించారు.గత ప్రభుత్వ హయాంలో 6 కోట్ల పైగా రూపాయలతో అభివృద్ధి పనులు చేసాముపిఆర్ ప్రాజెక్ట్స్ కింద 1 కోటి 21 లక్షల రూపాయలతో రోడ్డు వేసాము96 లక్షల రూపాయలతో సిసి రోడ్లు వేసాము.38 లక్షల రూపాయలు సీఎం ఆర్ ఎఫ్ కింద అందించాము.13 లక్షల రూపాయలతో పంచాయతీ భవనం,10 లక్షలతో స్మశాన వాటిక నిర్మించాము2.30 లక్షలు చంద్రన్న భీమా కింద ఇద్దరికీ అందించామన్నారు.ఈ ప్రభుత్వ హయాంలో ఒక అభివృద్ధి పని కూడా జరగలేదు.అభివృద్ధి జరగాలంటే తిరిగి మరల తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నెలబల్లి భాస్కర్ రెడ్డి,దుద్దా రాఘవ రెడ్డి,మట్టం శ్రావణి రెడ్డి,లక్కు కృష్ణా రెడ్డి, రాధా రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి,మల్లారెడ్డి,బాలకృష్ణ రెడ్డి,మన్నూరు శ్రీనివాసులు రెడ్డి,మధురెడ్డి,పంటా శ్రీనివాసులు రెడ్డి,మనుబోలు కృష్ణయ్య నాగేశ్వరావు,వెంకటేశ్వర్లు నాయుడు,వెంకటేశ్వర్లు రాజు ముమ్మడి అమరేంద్ర,శ్రీనివాసులు, మనుబోలు శ్రీనివాసులు స్థానికులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న బుధవారం 13 మార్చి 2024

# ఊచలు లెక్కపెట్టిస్తాం..!

- కాకాణి నేతృత్వంలో అక్రమాలకు అడ్డగోలుగా ఇరిగేషన్ శాఖ
- ఈ స్కాంలో మంత్రి కాకాణితో పాటు సీఎం జగన్మోహన్ రెడ్డికి షేర్
- నెల రోజుల క్రితమే రాష్ట్ర స్థాయి అధికారులకు ఆధారాలతో సహా రైతులు ఫిర్యాదు
- డేంజర్ జోన్ లో ఉన్న సోమశిల ఆప్రాన్ పనుల బిల్లులకు రూ.20 కోట్లకు దిక్కులేదు

**నెల్లూరు పొలిటికల్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ఇరిగేషన్ శాఖలో భారీ కుంభకోణాన్ని పక్కా ఆధారాలు, సాక్ష్యాలతో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి బయటపెట్టారు. ఇవి రాజకీయ ఆరోపణలు కాదని, జర్నలిస్టులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి పనులు జరిగాయో, లేదో పరిశీలించాలని పిలుపునిచ్చారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ స్కామ్ పై సమగ్ర విచారణ జరిపి, అక్రమాలకు పాల్పడిన వారందరినీ ఊచలు లెక్కపెట్టిస్తామని హెచ్చరించారు. మంగళవారం నెల్లూరులోని టీడీపీ కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ ఇరిగేషన్ శాఖ అక్రమాలకు అడ్డాగా మారిందన్నారు. సెంట్రల్ డివిజన్ పరిధిలోని సర్వేపల్లి నియోజకవర్గంలోనే రెగ్యులర్ ఫండ్స్, ఓ అండ్ ఎం, ఎఫ్.డీ.ఆర్, ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.300 కోట్లను పనులు చేయకుండానే భోంచేశారని ఆయన ఆరోపించారు. ఒకే పనిని వివిధ హెడ్ల కింద వేర్వేరుగా చూపి నిధులు కాజేశారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో జరిగిపోయిన పనులకు కూడా ఈ ప్రభుత్వంలో మళ్లీ చేసినట్లు చూపి భారీ స్కామ్ కు పాల్పడ్డారని ఆయన పేర్కొన్నారు. ఎఫ్.డీ.ఆర్ 11/2021లో రూ.10 లక్షల లోపు పనులను రూ.100 కోట్లకు అగ్రిమెంట్ చేశారని ఆయన పేర్కొన్నారు. సీఎఫ్ఎంఎస్, జీవస్టీ పోర్టల్ లో 1/2022 నుంచి 12/2023 వరకు ఎవరి పేరుతో ఎంత పేమెంట్ జరిగిందో స్పష్టంగా ఉందన్నారు. పనులు చేయకుండానే సెంట్రల్ డివిజన్ పరిధిలో డ్రా చేసిన నిధుల వివరాలు నెల వారీగా ఆన్ లైన్ లో ఉన్నాయని ఆయన అన్నారు.శఉదాహరణకు ఈదగాలి హెడ్ రెగ్యులేటర్ కు ఓ అండ్ ఎం 12/2019లో రూ.9 లక్షలు మంజూరయ్యాయి. అదే పనికి 2021లో ఎఫ్.డీ.ఆర్ నిధులు రూ.9.50 లక్షలు డ్రా చేశారు. అసలు పనులు మాత్రం టీడీపీ ప్రభుత్వ హయాంలో నీరు-చెట్టు కింద రూ.9 లక్షలతో చేయడం జరిగిందన్నారు. హెడ్ రెగ్యులేటర్ షట్టర్స్ రీప్లేస్ మెంట్, కాంక్రీట్ పనులను ఒకసారి చేస్తే పది నుంచి 20 ఏళ్ల పాటు మళ్లీ చేసే అవసరం ఉండదు. కానీ పనులు చేయకుండానే రెండు, మూడు సార్లు నిధులు భోంచేశారని ఆయన ధ్వజమెత్తారు. ముత్తుకూరు గేటు వర్క్ షాపు వద్ద నీరు %--%చెట్టు నిధులు రూ.9.50 లక్షలతో 2017లో షట్టర్స్ ఏర్పాటు చేశారు. అదే పని పేరుతో 2021లో రూ.9.50 లక్షలు డ్రా చేశారని ఆయన పేర్కొన్నారు. షట్టర్ల ఏర్పాటుకు సుమారు రూ.9 కోట్లు మంజూరు చేయించి శ్రీదర్ ఇంజనీరింగ్ కంపెనీకి నామినేషన్ విధానంలో పనులు అప్పగించారని ఆయన అన్నారు. ఒక్క షట్టర్ ఏర్పాటు చేయకుండానే ఆ రూ.9 కోట్లు నిధులు స్వాహా అయిపోయాయని, కోడూరు సిస్టమ్ లో 19 పనులు, కృష్ణపట్నం కాలువకు సంబంధించి 21 పనులు, వల్లూరు కాలువ 14 పనులు, సర్వేపల్లి కాలువ పేరుతో 7 పనులు, సర్వేపల్లి రిజర్వాయర్ కింద 21 పనులకు నిధులు డ్రా చేశారు. వీటన్నింటిలో ఒక్క పని చేస్తే ఒట్టు అని ఆయన అన్నారు. కనుపూరు కాలువ కింద 16 పనులు, కొమ్మలపూడి బ్రాంచ్ కెనాల్ కింద 18 పనులు బుక్ చేశారు. ఈ పనులు చేయకుండానే కోట్ల రూపాయల నిధులు డ్రా అయ్యాయని చెప్పారు. నిధుల స్వాహాకు సంబంధించి పూర్తి వివరాలు జర్నలిస్టుల ముందు పెడుతున్నాం. క్షేత్రస్థాయిలోకి వెళ్లి పనులు జరిగాయో లేదో పరిశీలించవచ్చనని ఆయన తెలియజేశారు. పెన్నార్ డెల్టా సిస్టమ్ కింద ఐదు ప్యాకేజీల్లో పనులు చేసినట్టు చూపారని అవి కూడా బోగస్ అని ఆయన ధ్వజమెత్తారు. చరిత్రలో ఎప్పుడూ ఇలా అడ్డగోలుగా దోపిడీ జరగలేదన్నారు. ఓ అండ్ ఎంలో 4/2019 నుంచి 3/2022 వరకు పనులు చేయకుండానే ఎంత నిధులు డ్రా చేశారో ఆన్ లైన్ లో స్పష్టంగా ఉన్నాయని తెలిపారు. కొమ్మరపూడి %--%ములుముడి వద్ద కాలువ హద్దుకు రాళ్లు నాటి ట్రెంచ్ ఏర్పాటు చేశామని నిరంజన్ రెడ్డి పేరుతో రూ.90 లక్షలు డ్రా చేశారని ఆయన పేర్కొన్నారు. కనుపూరు కాలువ పరిధిలో మామిడిగుంట చెరువులో సిల్టు తీయడం పేరుతో మరొకరికి రూ.25 లక్షలు జమయ్యాయని ఆయన పేర్కొన్నారు. ఎన్.ఆర్.ఈ.జీఎస్ నిధులతో కాలువలు పూడికలు తీసినట్లు చూపి ఒక్కో ఊరిలో రూ.30 లక్షలు నుంచి రూ.80 లక్షల వరకు లేపేశారని, ఒక్క సర్వేపల్లి నియోజకవర్గంలో ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ నిధులు రూ.70 కోట్లు వరకు డ్రా అయినట్లు తెలుస్తోందన్నారు. పొదలకూరు మండలం విరువూరులో రైతులు చందాలు వేసుకుని కాలువ తవ్వుకుంటే కాకాణి గోవర్ధన్ రెడ్డి శిష్యుడు రూ.54 లక్షలు డ్రా చేసుకున్నాడని, ఎక్కువ శాతం నిధులు శ్రీధర్, నిరంజన్ రెడ్డిల పేరుమీదే డ్రా అయ్యాయి. వీరిద్దరూ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి బినామీలు, ఏజెంట్లు అని ఆయన పేర్కొన్నారు. ఒక్క సర్వేపల్లిలో నియోజకవర్గంలోనే రూ.300 కోట్ల స్కామ్ వెలుగుజూసింది. ఇక జిల్లా వ్యాప్తంగా పరిశీలిస్తే ఏ స్థాయిలో ఉంటుందో ఊహించుకోవచ్చు అని ఆయన అన్నారు. ప్రధానమైన సోమశిల జలాశయ ఆఫ్రాన్ దెబ్బతింటే మాత్రం పట్టించుకోరని ఆయన ధ్వజమెత్తారు. ఇప్పటికే ఈ స్కామ్ వివరాలు, పక్కా సాక్ష్యాధారాలను ఏపీ విజిలెన్స్ కమిషన్, ఏసీబీ డీజీ, ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఈఎన్సీ, కడా కమిషనర్, క్వాలిటీ కంట్రోల్ చీఫ్ ఇంజనీర్, తెలుగు గంగ చీఫ్ ఇంజనీర్, కలెక్టర్ కు పంపామని ఆయన తెలియజేశారు. నెల రోజుల క్రితం పక్కా ఆధారాలను అధికారులకు పంపితే ఈ రోజుకి విచారణ లేదన్నారు. ఒక్క అధికారిపై చర్యలు లేవన్నారు. జిల్లాలో ప్రజల సొత్తు పట్టపగలే దోపిడీకి గురవుతున్నా కలెక్టర్ కు పట్టదని, వైసీపీ నాయకులు, మంత్రులు, ఎమ్మెల్యేలు ఏమి చెబితే అదే ఆయన చేస్తారని ఆయన అన్నారు. నెల్లూరు జిల్లాలో ఇన్ని దారుణాలు జరుగుతుంటే సీఎం జగన్మోహన్ రెడ్డి ఏం చేస్తున్నారు. అన్నింటిలో షేర్ తీసుకుని అక్రమాలను ఆయనే ప్రోత్సహిస్తున్నారని తెలుస్తోందన్నారు. కృష్ణపట్నం పోర్టు గేటు వద్ద కాకాణి ఏర్పాటు చేసిన ప్రైవేటు టోల్ లోనూ సీఎం జగన్మోహన్ రెడ్డికి వాటా ఉందంట, ఇప్పుడు ఇరిగేషన్ శాఖలో దోచేసిన వందల కోట్ల రూపాయలను కాకాణి ఒక్కడే తీసుకున్నాడా. లేక జగన్మోహన్ రెడ్డికి కూడా వాటా వెళ్లిందా అని అనుమానం వ్యక్తం చేశారు. మరికొద్ది రోజుల్లోనే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాబోతోందని, ఈ అక్రమాలన్నింటిపై నిపుణుల కమిటీతో విచారణ జరిపించి అక్రమాలకు పాల్పడిన ఏ ఒక్కరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని, తప్పు చేసిన వారంతా ఊచలు లెక్కపెట్టాల్సిందేనని ఇన్ని దారుణాలను మౌనంగా చూస్తున్న కలెక్టర్ ను కూడా వదిలిపెట్టబోమని ఆయన హెచ్చరించారు.

## ప్రతిపక్షాలన్నీ ఏకమైనా వైసీపీ దే విజయం : ఎమ్మెల్యే కిలివేటి



**నాయుడుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** రాష్ట్రంలో జరుగునున్న ఎన్నికల్లో ప్రతిపక్షాలన్నీ ఏకమైనా వైసీపీ దే విజయమని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు.మంగళవారం నాయుడుపేట పట్టణంలో జరిగిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 14 వ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. తొలుతాయన మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం స్థానిక వైసీపీ నాయకులతో కలిసి భారీ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజల గుండె చప్పుడు నుండి పుట్టిన పార్టీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా పేదలకు, రైతులకు,మహిళలకు,విద్యార్థులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టే అమలు చేశారని కొనియాడారు. వైసీపీ ఆవిర్భావం వల్లనే రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నట్లు ప్రజలు నమ్ముతున్నారనిఆయన తెలిపారు.వాలంటరీ వ్యవస్థ, సచివాలయ వ్యవస్థలను ఏర్పాటు చేసి దేశంలో ఎక్కడా లేనివిధంగా పరిపాలనను ప్రజల వద్దకు తీసుకువచ్చారని తెలిపారు. నవరత్నాలు లో భాగంగా కుల మతాలకు, రాజకీయాలకు అతీతంగా అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళలకు అగ్ర తాంబూలం ఇస్తుందని తెలిపారు. 50శాతం మహిళా రిజర్వేషన్ అమలు చేసినట్లు తెలిపారు. తమ అధినేత సీఎం జగన్ మోహన్ రెడ్డి మీకు మేలు జరిగి ఉంటేనే ఓటేయండి అని అడుగుతున్నారని తెలిపారు. చంద్రబాబు,పవన్ లు ధైర్యం ఉంటే అలా అడగ్గలరా అని ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని, జగన్మోహన్ రెడ్డి మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి,నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి, కౌన్సిలర్లు ధారా రవి, షేక్ షబ్బీర్, కావేరిపాకం అశోక్ కుమార్, దువ్వూరు లక్ష్మీనారాయణ రెడ్డి, పాలేటి నాగార్జున,సరిత,కో ఆప్షన్ సభ్యులు చదలవాడ కుమార్, వైసీపీ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి ఒట్టూరు కిషోర్ యాదవ్, వైసిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి ఈదా రత్నశ్రీ, రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ దశరథరామిరెడ్డి,మాజీ ఏఎంసీ డైరెక్టర్ నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, వైసిపి నాయకులు బైన మల్లికార్జున్ రెడ్డి, కటకం జయరామయ్య, అన్నమేడు చంద్రారెడ్డి,పేట చంద్రారెడ్డి, షేక్ రహంతుల్లా, చెందేటి వెంకటేశ్వర్లు, పేర్నాటి రాహుల్, చేవూరు చెంగయ్య, షేక్ జిలాని, షేక్ రఫీ,బాబు, పిల్లాసిమణి, సాదు మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు భద్రత, భరోసా కల్పించడానికి ఫ్లాగ్ మార్చ్

- దొరవారిసత్రం మండలం లో కేంద్ర బలాగాలతో ఫ్లాగ్ మార్చ్
- దొరవారి సత్రం ఎస్సై తిరుమల రావు

**నాయుడుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** రాబోవు సార్వత్రిక ఎన్నికల ను దృష్టిలో పెట్టుకుని శాంతి భద్రలకు ఎటాంటి విఘాతం కలగకుండా ప్రజలు స్వేచ్ఛ గా తమ ఓటును వినియోగించుకోవచ్చని నాయుడుపేట రూరల్ సిఐ జగన్మోహన్ రావు పేర్కొన్నారు. ఇందులో భాగంగా దొరవారి సత్రం మండలంలో కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామని ఆయన తెలి పారు. సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని ఆయన కోరారు. అలాగే దొరవారిసత్రం మండలంలో పోలీసు 30 యాక్టు అమలులో ఉంటుందన్నారు. సభలు, సమావేశాలు నిర్వహించాలంటే ముందుగానే అనుమతి తీసుకోవాలని తెలిపారు. నిబంధనలను అతిక్రమించి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడరాదన్నారు. కార్యక్రమంలో ఎస్సై తిరుమల రావు, వారి సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజాప్రశ్న బుధవారం 13 మార్చి 2024

# గూడూరులో ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం



## వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మేరీగ మురళీధర్

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆమిర్భావ దినోత్సవాన్ని మంగళవారం గూడూరు లో ఘనంగా నిర్వహించారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, స్వచ్ఛంద చైర్పర్సన్ పోనకా దేవసేనమ్మ పాల్గొన్నారు.నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించి ప్రజలకు అండగా నిలుస్తానని వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మేరీగ మురళీధర్ ప్రజలకు హామీ ఇచ్చారు.వైకాపా ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గూడూరు పట్టణంలోని బనిగిసాహెబ్ ప్రాంతంలో ఏర్పాటై ఉన్న వైఎస్సార్ విగ్రహానికి మేరిగ మురళీధర్ తో పాటు స్వచ్ఛఆంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ తదితరులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.గూడూరు పట్టణంలో వైకాపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.స్థానిక బనిగిసాహెబ్ పేట ప్రాంతంలో ఏర్పాటై ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద వైకాపా నియోజక వర్గ సమన్వయ కర్త మేరిగ మురళీధర్,స్వచ్ఛఆంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ,పార్టీ సీఈసీ సభ్యులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి తదితరులు నాయకులు,కార్యకర్తల నడుమ వేడుకలు జరుపుకున్నారు.ముందుగా దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.పార్టీ జెండాను ఎగుర వేశారు.అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.జోహార్ వైఎస్సార్ అంటూ నినదించారు.ఈ సందర్భంగా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మరియు ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ మాట్లాడుతూ.. వైయస్ జగన్మోహన్ రెడ్డి కులాలకు అతీతంగా, రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అందించారన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ పూర్తి చేశారని కీర్తించారు.అదేబాటలో ఆయన తనయుడు సీఎం జగన్మోహన్ రెడ్డి పేదలకు అనేక సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని కొనియాడారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తనను గెలిపించేందుకు అందరూ క్రుషి చేయాలని ఆయన వివరించారు.స్వచ్ఛఆంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ మాట్లాడుతూ..మహానేత వైఎస్సార్ మరణించిన తరువాత జగన్మోహన్ రెడ్డిని కాంగ్రెస్,టిడిపి వంటి పార్టీలు అనేక ఇబ్బందులకు గురిచేసినా ధైర్యంగా ముందడుగు వేశారన్నారు.ప్రజలే నా వాళ్ళు అంటూ ముందుకు కదలడంతో నేడు దేశంలోనే గుర్తింపు పొందారని తెలిపారు.ప్రజా సంకల్పయాత్రలో ప్రజల ఇబ్బందులు గుర్తించి ఆ ప్రకారంగా సంక్షేమ పథకాలు అమలు చేసి పేదల హ్రుదయాల్లో జగన్ నిలిచిపోయారని పేర్కొన్నారు.సంక్షేమ పథకాలకు సంబంధించిన నగదు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోజమచేయడంవైకాపాకేసాధ్యమైందన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా రిజర్వేషన్లను అమలు సీఎం జగన్మోహన్ రెడ్డి అమలు చేశారని తెలిపారు.వచ్చే ఎన్నికల్లో మేరిగ మురళి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని దేవసేనమ్మ వివరించారు. ఇంకా మరికొందరు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చేవూరి విజయమోహన్ రెడ్డి,బోమిడి శ్రీనివాసులు,మల్లు విజయకుమార్ రెడ్డి,కోడూరు మీరారెడ్డి,నాశిన నాగులు,బత్తిని విజయకుమార్,కొండూరు సునీల్ రెడ్డి,బాబు రెడ్డి,మగ్దూం మొహిద్దీన్,పూర్ణచంద్ర,అశోక్ రెడ్డి,ప్రతాప్.రెడ్డి,కుమార్.రాజా,అన్నంమురళి,హాషిమ్,సాయి,ముని తదితరులు పాల్గొన్నారు.





# జగనన్న నాయకత్వం వర్ధిల్లాలి

## ఓజిలిలో ఘనంగా వైఎస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవం

**ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ఆంధ్ర రాష్ట్రంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి రెండు కళ్ళుగా భావించి పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న జగన్మోహన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలని సీనియర్ వైకాపా నాయకులు ముమ్మడి సుబ్బారావు యాదవ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ఓజీలలోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ విగ్రహానికి స్థానిక గ్రామస్తులతో కలిసి గజమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడు లేనివిధంగా సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులను చేసిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికి, సూళ్లూరుపేట ఎమ్మెల్యే కి సంజీవయ్యకే దక్కుతుందన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సీఎం జగన్మోహన్ రెడ్డిని కొనియాడారు. రానున్న ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిచి ముఖ్యమంత్రిగా రెండో పర్యాయం సీఎం జగన్మోహన్ రెడ్డి తథ్యమని అభిప్రాయ వ్యక్తం చేశారు. అదేవిధంగా సులూరుపేట నియోజకవర్గంలో సంజీవయ్య అఖండ మెజారిటీతో గెలిచి రెండో పర్యాయం ఎమ్మెల్యేగా మంత్రిగా వస్తారని ఆశాభావం తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్థాపించి నేటికీ 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎంతో గర్వకారణంగా ఉందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్కె కాజా బాషా, సీనియర్ నాయకులు చిట్టేటి దశయ్య, అందలమాల శ్రీనివాసులు, మారేళ్ల నారయ్య , అల్లిపూడి దయాకర్, గంగా మోహన్, తదితరులు ఉన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి.. గుండెల్లో పెట్టుకుంటా

- మీ కష్టాల్లో తోడుంటా..!!
- సూళూరుపేట టీడీపీ అభ్యర్థి నెలవల విజయశ్రీ
- గెలుపే లక్ష్యంగా కురుగొండ నుంచి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం
- సూళ్లూరుపేట నియోజవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా
- నాన్నతో సహ పెద్దల సహకారం తీసుకుంటా..వారి బాటలోనే నడుస్తా
- అండగా నిలవండి..అభివృద్ధి చేసి చూపిస్తా..!
- అధిష్టానం నమ్మకం నిలబెట్టుకుంటా..!

**ఓజిలి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** తనకు ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం ఇవ్వాలని, మీ కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటానని తేదేపా ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ నెలవల విజయశ్రీ ఓజిలి మండల ప్రజలకు హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమని, తనను ఆశీర్వదిస్తే సూళ్లూరుపేట నియోజకవర్గాన్ని ఓజిలి మండలాన్ని ను మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఒక్క అవకాశం ఇవ్వండి సూళూరుపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా అని సూళూరుపేట నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి నెలవల విజయశ్రీ అభ్యర్థించారు. మంగళవారం కురుగొండ నుంచి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ప్రజల ఆశీర్వాదంతో నిరంతరం ప్రజాసేవే ధ్యేయంగా సూళ్లూరుపేట నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా మీ బిడ్డగా, మీ మీ చెల్లిగా, మీ అక్కగా,మీ కుటుంబంలో ఒక్కరిగా మీ ఆశీర్వాదం కోసం వస్తున్నా...అంటూ మ సులూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ నెలవల విజయశ్రీ తొలిరోజు ప్రచారంలో బుల్లెట్ల దూసుకుపోయింది. తొలి రోజు ప్రచారం ప్రారంభించిన వేళ వందలాదిగా ప్రజలు నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పెద్ద సంఖ్యలో ప్రచారంలోపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన కుటుంబ సభ్యుల వలే అందరినీ గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని హామీ ఇచ్చారు.రాష్ట్రాన్ని గాడిన పెట్టాలన్నా.. అన్ని వర్గాలకు సమానంగా సంక్షేమ ఫలాలు అందివ్వాలన్నా తిరిగి చంద్రబాబు సీఎం కావాలని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. కక్ష సాధింపులే లక్ష్యంగా పెట్టుకుని పాలిస్తున్న వైసీపీ ప్రభుత్వం కొన్ని రోజుల్లో కనుమరుగవుతుందని రాష్ట్రంలోని యువత భవి ష్యత్తు నారా లోకేశ్ బాబు తో, రాష్ట్ర ప్రజల భవిష్య త్తు చంద్రబాబు నాయు డు,జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తోనే సాధ్యమని ఆయన అన్నారు.సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా తనను ప్రకటించిన జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు,తెలుగుదేశం పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.పార్టీకి, ప్రజలకు అందుబాటులో ఉంటాననితెలిపారు. సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రజలు టిడిపి మహిళా అభ్యర్థిగా తనను ఆదరించి గెలిపించాలని కోరారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల అభివృద్ధి,సంక్షేమమే ధ్యేయంగా పనిచేసేది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ విజయం కోసం పనిచేసి, తన గెలుపుకు కృషి చేయాలని కోరారు.



# ఎన్నికల్లో వైసిపి ఇంటికిపోవడం ఖాయం

- తేదేపా ఎమ్మెల్యే అభ్యర్థి పాశిం సునీల్ కుమార్
- తేదేపా లో కొనసాగుతున్న చేరికలు
- వెందోడు నుంచి నుండి 30 కుటుంబాలు టిడిపి లో చేరిక....
- పార్టీ కడవ కప్పి ఆహ్వానిస్తున్న పాశిం సునీల్ కుమార్

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో ఇంటికి పోవడం ఖాయమని గూడూరు తేదేపా ఎమ్మెల్యే అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ అన్నారు.గూడూరు రూరల్ మండలం వెందోడు పంచాయతీకి చెందిన 30 కుటుంబాల వైసిపి వారిని స్థానిక నాయకుల ఆధ్వర్యంలో, వెంకటేశ్వర స్వామి దేవాలయం ట్రస్ట్ బోర్డు మాజీ ఛైర్మెన్ కనుమూరు హరిశ్చ%శీ%ద్రా రెడ్డి గారితో కలసి పార్టీ కండువా కప్పి పార్టీలోకిఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అంటూఅధికారంలోకొచ్చి అవినీతి, అక్రమాల్లో ప్రజల్ని నిలువునా ముంచేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి పాపాలు పండే రోజులు దగ్గర పడ్డాయని గూడూరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తలమంచి శ్రీనివాసులు రెడ్డి , యలపల్లి వెంకయ్య, గుంజి చెంచయ్య, చికోలు మల్లికార్జున్ తదితరులను కండువా కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు కొండూరు వెంకటేశ్వర్లు రాజు,రవిరెడ్డి, మధురెడ్డి,మట్టం శ్రావణి రెడ్డి,భాస్కర్,నాగేశ్వరరావు,ముమ్మడి అమరేంద్ర,శ్రీనివాసులు, మనుబోలు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాప్రశ్న
బుధవారం 13 మార్చి 2024

# నేను ధన్యజీవిని..!



- నా మనసు ఆనందంతో నిండిపోయింది
- టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి
- 9,000 మందికి పైగా ఉద్యోగులకు, పెన్షనర్లకు ఇంటి స్థలాలు
- ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డితోనే ఇది సాధ్యమైంది
- పండుగ వాతావరణంలో ?మూడో విడత ఇళ్ల పట్టాల పంపిణీ
- ఉద్యోగుల ఇళ్ల స్థలాలపై దుష్ప్రచారాన్ని నమ్మకండి
- టీటీడీ ఈవో ఏవి.ధర్మారెడ్డి

**తిరుపతి ప్రతినిధి( ప్రశ్న న్యూస్) :** ప్రపంచంలో ఎక్కడా జరగని విధంగా ఇంత తక్కువ వ్యవధిలో టీటీడీలో పనిచేస్తున్న 9,000 మందికి పైగా ఉద్యోగులకు, విశ్రాంత ఉద్యోగులకు ఇంటి స్థలాలు ఇవ్వడంతో తన జీవితం ధన్యమైందని, తన మనసు ఆనందంతో నిండి పోయిందని టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకరరెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. తిరుపతి మహతి ఆడిటోరియంలో మంగళవారం జరిగిన మూడో విడత ఇళ్ల పట్టాల పంపిణీ పండుగ కార్యక్రమంలో ఛైర్మన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. టీటీడీ ఛైర్మన్, ఈవో శ్రీ ఏవి.ధర్మారెడ్డి కలిసి 4 వేల మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఇంటిస్థలం ప్రొసీడింగ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ 16 ఏళ్ల క్రితం తాను టీటీడీ ఛైర్మన్ గా ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి ఆదేశాలతో టీటీడీ ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ప్రయత్నించామని చెప్పారు. తన పదవీకాలం ముగిసిన తర్వాత వచ్చిన అడ్డంకుల కారణంగా ఉద్యోగులకు ఇళ్ల స్థలాల కేటాయింపు నిలిచిపోయిందని, ఆ బాధ ఇప్పటికీ తన మెదడును తొలుస్తోందని చెప్పారు. శ్రీ వేంకటేశ్వర స్వామివారి కరుణ, ముఖ్యమంత్రివర్యులు వైఎస్.జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో రెండోసారి తనకు టీటీడీ ఛైర్మన్ గా అవకాశం వచ్చిందని, ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకే స్వామివారు తన భుజం తట్టినట్టుగా భావిస్తున్నానని అన్నారు. సర్వీసులో ఉన్న ఉద్యోగులతో పాటు విశ్రాంత ఉద్యోగులందరికీ ఇళ్లస్థలాలు ఇవ్వాలని సంకల్పం చేసుకున్నానన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రివర్యుల దృష్టికి తీసుకెళ్లగానే వెంటనే అంగీకరించారని చెప్పారు. వడమాలపేట, పాదిరేడు అరణ్యం వద్ద రెండు విడతల్లో 432 ఎకరాల్లో 5,221 మంది ఉద్యోగులకు ఇంటి స్థలాలు కేటాయించామన్నారు. ప్రస్తుతం ఏర్పేడు మండలం పల్లం వద్ద ఉద్యోగులకు, సర్వీస్ పెన్షనర్లకు, ఫ్యామిలీ పెన్షనర్లకు కలిపి 4000 మంది ఇంటి స్థలాలు కేటాయిస్తున్నట్టు వెల్లడించారు. ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బాధ్యతాయుమైన ప్రభుత్వం ఉండబట్టే టీటీడీ ఉద్యోగులకు ఇంటి స్థలాల కేటాయింపు జరిగిందన్నారు. ఇంకా మిగిలిపోయిన ఉద్యోగులు, పెన్షనర్లకు అందరికీ తప్పకుండా ఇంటి స్థలాలు కేటాయిస్తామని తెలియజేశారు. అదేవిధంగా టీటీడీలోని కార్పొరేషన్, కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్, ఎఫ్ఎంఎస్ కార్మికులు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులందరికీ రు.5 వేల నుండి రూ.20 వేల వరకు వేతనాలు పెంచినట్లు తెలియజేశారు. ఇలాంటి మంచి పనులు చేపట్టేందుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న టీటీడీ ఈవో ఏవి.ధర్మారెడ్డికి, జేఈవో వీరబ్రహ్మంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. టీటీడీ ఈవో ఏవి.ధర్మారెడ్డి మాట్లాడుతూ వడమాలపేట, పల్లం ప్రాంతాల్లో టీటీడీ ఉద్యోగులకు, పెన్షనర్లకు కేటాయించిన ఇంటి స్థలాలకు సంబంధించి కొన్ని పత్రికలు, కొందరు వ్యక్తులు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని కోరారు. వడమాలపేట వద్ద రెండు విడతల్లో కలిపి 432 ఎకరాల్లో 5,221 మంది ఉద్యోగులకు ఇంటి స్థలాలకు సంబంధించి లేఅవుట్, ప్లాట్ నంబర్లు వేసి, డిప్ తీసి ప్రొసీడింగ్స్ అందించామన్నారు. ప్రస్తుతం రిజిస్ట్రేషన్లు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ భూమి కొనుగోలు, లేఅవుట్ అభివృద్ధి పనుల కోసం రూ.150 కోట్లు వెచ్చించామని వెల్లడించారు. అదేవిధంగా ఏర్పేడు మండలం పల్లం గ్రామం వద్ద 400 ఎకరాలు ప్రభుత్వం నుండి కొనుగోలు చేసేందుకు రూ.90 కోట్లు వెచ్చించామని, 320 ఎకరాలను ఇప్పటికే జిల్లా అధికారులు టీటీడీకి స్వాధీనం చేశారని చెప్పారు. స్వాధీనం చేసుకున్న స్థలంలో ఉద్యోగులకు ఇంటి స్థలాలు కేటాయిస్తూ ప్రస్తుతం ప్రొసీడింగ్స్ ఇస్తున్నామని, వెంటనే ప్లాట్ నంబర్లు వేసి, డిప్ తీసి ఉద్యోగులకు కేటాయిస్తామని వివరించారు. ఇక్కడ 723 మంది ఉద్యోగులకు, 3277 మంది పెన్షనర్లకు కలిపి 4,000 మందికి ఇంటి స్థలాల కేటాయిస్తున్నామని తెలియజేశారు. 2015వ సంవత్సరం వరకు చేరిన రెగ్యులర్ ఉద్యోగుల్లో 800 మంది, పెన్షనర్లు 1,780 మంది ఇంకా మిగిలారని చెప్పారు. పల్లం వద్ద ప్రస్తుతం 100 ఎకరాలు మిగులుగా ఉందని, మరో 200 ఎకరాలు ప్రభుత్వం నుండి కొనుగోలు చేసి మిగిలిన 2,580 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఇంటి స్థలాలు కేటాయిస్తామని తెలియజేశారు. ఉద్యోగుల ఇంటి స్థలాల కోసం ఇప్పటివరకు దాదాపు రూ.240 కోట్లు టీటీడీ ఖర్చు చేసిందని తెలిపారు. ఉద్యోగులు ఇప్పటివరకు రూ.85 కోట్లు టీటీడీకి తిరిగి చెల్లించారని, మిగిలిన ఉద్యోగులందరూ టీటీడీకి సొమ్ము చెల్లించి రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈఓ వీరబ్రహ్మం, సంక్షేమ విభాగం డెప్యూటీ ఈవో స్నేహలత, ఇతర అధికారులు, ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

## నేడు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ నెల్లూరు రాక



**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ బుధవారం నెల్లూరు నగరానికి విచ్చేయనున్నారు. బుధవారం మధ్యాహ్నం 1.40 గంటలకు గన్నవరం విమానాశ్రయం నుంచి హెలికాప్టర్లో బయలుదేరిన గవర్నర్ 2.55 గంటలకు నెల్లూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్ లోని హెలీపాడ్ కు చేరుకుంటారు. అక్కడ నుంచి మినర్వా గ్రాండ్ హెూటల్ కు చేరుకుంటారు. 3.35 గంటలకు మినర్వా నుంచి బయలుదేరి మధ్యాహ్నం 3.40 గంటల నుంచి 5.10 గంటల వరకు శ్రీ వెంకటేశ్వర కస్తూర్బ కళాక్షేత్రంలో జరిగే పీఎం సూరజ్ ప్రారంభ కార్యక్రమంలో గవర్నర్ పాల్గొంటారు. తొలుత కళాక్షేత్రంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక స్టాళ్లను గవర్నర్ పరిశీలిస్తారు. లబ్ధిదారులకు రుణాల మంజూరు పత్రాలు, ఆయుష్మాన్ హెల్త్ కార్డులు, ఐ ఐ ఈ కిట్లు, మెగా చెక్కును గవర్నర్ అందజేస్తారు. అనంతరం పోలీస్ పరేడ్ మైదానం చేరుకుని హెలికాప్టర్లో గన్నవరం విమానాశ్రయం చేరుకుంటారు.

**కస్తూర్బా కళాక్షేత్రంలో ఏర్పాట్లు :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పర్యటనకు సంబంధించిన ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ హరి నారాయణన్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం నగరంలోని శ్రీ వెంకటేశ్వర కస్తూర్బా కళా క్షేత్రంలో గవర్నర్ పర్యటన ఏర్పాట్లను కలెక్టర్, ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి పరిశీలించారు. కళాక్షేత్రంలో చేపట్టాల్సిన ఏర్పాట్లు, కార్యక్రమం నిర్వహణపై కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. భద్రతాపరమైన ఏర్పాట్లపై పోలీసు అధికారులకు ఎస్పీ దిశా నిర్దేశం చేశారు. నగరంలో గవర్నర్ ప్రయాణించే మార్గాల్లో ట్రాఫిక్ క్లియరెన్స్, బందోబస్తు ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు ఎస్పీ పలు సూచనలు చేశారు. గవర్నర్ పర్యటన ఏర్పాట్లపై మంగళవారం ఉదయం క్యాంపు కార్యాలయంలో అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.

# నెలవల విజయశ్రీ గెలుపుకై సైనికుల్లా పనిచేయండి

- నారా చంద్రబాబు నాయుడు గెలుపు చారిత్రక అవసరం
- పేటను టిడిపి కంచుకోటగా మార్చుకుందాం
- తిరుపతి పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి
- ఫుల్ జోష్ లో తడ మండల తెలుగు తమ్ముళ్లు




**సూళ్లూరుపేట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తెలుగుదేశం పార్టీ మహిళలకు ప్రాధాన్యత ఇస్తుందని మరోసారి రుజువైందని సూళ్లూరుపేట నియోజకవర్గం టిడిపి అభ్యర్థిగా మహిళను ప్రకటించడం ఇందుకు నిదర్శనమని పేట టిడిపి అభ్యర్థి నెలవల విజయశ్రీ గెలుపుకై నాయకులు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని వైసీపీ ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలుగా టిడిపి నాయకులు కార్యకర్తలు ఎదుర్కొన్న సమస్యలను అక్రమ కేసులు దౌర్జన్యాలు గుర్తు చేసుకుంటూ కసితో నిబద్ధతతో టిడిపి విజయానికి కృషి చేయాలని రాబోయేది ప్రజల ప్రభుత్వమేనని తిరుపతి పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి కార్యకర్తలకు నాయకులకు దిశా నిర్దేశం చేశాడు. మంగళవారం తడ మండలం పరిధిలోని అన్ని గ్రామాల నాయకులతో కార్యకర్తలతో క్లస్టర్ ఇన్చార్జిలతో, యూనిట్ ఇన్చార్జిలతో, సమావేశం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమం తడ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కామిరెడ్డి మురళి రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సూళ్లూరుపేట టిడిపి ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఐదేళ్ల వైసిపి పాలనలో కబ్జాలు దౌర్జన్యాలు అరాచకాలు రాజ్యమేలుతున్నాయని అభివృద్ధి శూన్యమని రామరాజ్యం మరలా రావాలంటే నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసుకోవాలని చంద్రబాబు నాయుడు విజయం చారిత్రక అవసరమని నాయకులు కార్యకర్తలు సూళ్లూరుపేట టిడిపి అభ్యర్థి నెలవల విజయశ్రీ విజయానికి కృషి చేయాలని కోరారు. మాజీ మంత్రి పరసారత్నం మాట్లాడుతూ ప్రజా వేదిక కూల్చడంతో ప్రారంభమైన వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిందని రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే యువతకు ఉద్యోగ అవకాశాలు రావాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని పేట అభ్యర్థి నెలవల విజయశ్రీ విజయానికి కృషి చేయాలని కోరారు సూళ్లూరుపేట టిడిపి అభ్యర్థి నెలవల విజయశ్రీ మాట్లాడుతూ విజయానికి కృషి చేయండి అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని పార్టీ నాయకులకు కార్యకర్తలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బొమ్మన శ్రీధర్, తడ మండల ప్రధాన కార్యదర్శి నీలకంఠం,జీవ, సుదర్శన్ మొదలయార్, కె.వి.రెడ్డి, బొమ్మన పాళని, సెల్వం, గండవరం రమేష్ రెడ్డి,టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న
బుధవారం 13 మార్చి 2024

# ఆద్యంతం.. కైలాసగిరి..ప్రదక్షిణోత్సవం



- శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల గిరిప్రదక్షిణ...
- భగవంతుడు...భక్తుల చెంతకు..
- అడుగడుగునా భక్తకోటి నీరాజనాలు
- గిరి ప్రదక్షిణం' పులకించిన భక్త జనం
- అంగరంగ వైభవంగా ముక్కంటి బ్రహ్మోత్సవాలు

**శ్రీకాళహస్తి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** భగవంతుడు.. భక్తుల చెంతకు వెళ్లే దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి. మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల్లో శివయ్య పెళ్లికి వచ్చిన బంధుగణాన్ని, సమస్త భక్తగణానికి వీడ్కోలు పలికేందుకు నిర్వహించిన కైలాసగిరి ప్రదక్షిణోత్సవం ఆద్యంతం వైభవంగా సాగింది. 21 కిలోమీటర్ల పొడవునా వ్యాపించి ఉన్న కైలాసగిరి పర్వతశ్రేణుల చుట్టూ భక్తవత్సలుడైన భగవంతునితో పాటు వేలాది మంది భక్తులు నడుచుకుంటూ వెళ్లారు. విల్లంభులు ధరించిన పరమేష్ఠి ఆగమనంతో.. పల్లె ప్రాంతాలన్నీ పులకించిపోయాయి. నవ దంపతులకు అడుగడుగునా భక్తకోటి నీరాజనాలు పలుకుతూ ఆనందంతో ఉప్పొంగిపోయారు. గిరిప్రదక్షిణ వెళ్లలేని భక్తులు ఎదురుగా శుకబ్రహ్మాశ్రమం వద్దకు వెళ్లి ఉత్సవమూర్తులకు స్వాగతం పలికారు. ఆలయ వేద పండితులు అర్ధగిరి స్వామి మాట్లాడుతూ ఈ గిరిప్రదక్షణలో స్వామి అమ్మవాళ్ళతో పాటు వేలాదిమంది భక్తులు తండోపతండాలుగా స్వామి అమ్మవార్ల వెంట భక్తిపారారసంతో నడిచి వెళ్లే ఘట్టం అత్యంత అద్భుతంగా ఉంటుందని ఈ గిరి ప్రదర్శనలో పాల్గొన్న భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకుంటే సకల శుభాలు చేకూర్తాయని తెలియజేశారు. అనంతరం బంగారు అశ్వం, సింహవాహనాలపై పట్టణ వీధుల్లో ఊరేగుతూ ముక్కంటీశుడు భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. పరమేశ్వరుడికి దేశవ్యాప్తంగా అనేక దేవాలయాలు ఉన్నాయి. ఒక్కోచోట శివలింగానికి ఒక్కో ప్రాముఖ్యత ఉంటుంది. వీటన్నింటిలో శ్రీకాళహస్తి దక్షిణ కైలాసంగా పిలవబడుతుంది. తిరుపతి జిల్లాలో స్వర్ణముఖి నదికి తూర్పు ఒడ్డున శ్రీకాళహస్తి క్షేత్రం ఉంది. భారతీయ వాస్తు కళ ఎంత గొప్పదో ఈ ఆలయం చూస్తే అర్థమవుతుంది. ఈ శివ లింగాన్ని ప్రాణం గల శివలింగంగా భక్తులు విశ్వసిస్తారు. ప్రాణ వాయులింగంగా భక్తులచే పూజలందుకునే ఈ లింగం తెల్లని వర్ణంలో ఉంటుందన్న విషయం తెలిసిందే.



# మహిళలను కించపరిచే టీడీపీ, జనసేనలను తరిమికొట్టండి : మంత్రి రోజా



**తిరుమల ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** రాష్ట్రంలోని మహిళలను హేళనగా, చులకనగా, అసభ్యకరంగా చూస్తూ వారి చావుకు కారణం అవుతున్న టీడీపీ, జనసేనలను వచ్చే ఎన్నికల్లో తరిమికొట్టాలని మంత్రి ఆర్కే రోజా పిలుపునిచ్చారు. తిరుమలలో ఏపీ టూరిజం కు సంబంధించి అన్నమయ్య, బాలాజీ, నారాయణగిరి రెస్టారెంట్లను ఆమె మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రోజా మాట్లాడుతూ తిరుమల కొచ్చే భక్తులకు మంచి క్వాలిటీ, క్వాంటిటీ అందించే లక్ష్యంతో మూడు కొత్త రెస్టారెంట్లను అందుబాటులోకి తేవడం గర్వకారణంగా ఉందన్నారు. టీటీడీ నిర్ణయించిన ధరల ప్రకారం స్టార్ హొటల్ తరహాలో నాణ్యమైన భోజనాన్ని భక్తులు అందించేలా జరుగుతుందన్నారు.

## ఇంటి పట్టా వచ్చిందని మీడియాకు చెప్పడమే ఆమె చేసిన నేరమా..

ప్రతి మహిళ బాధపడే విధంగా ఈరోజు గీతాంజలి చనిపోవడం చాలా బాధ వేసిందన్నారు. కేవలం తన కొచ్చిన ఇంటి పట్టాను సంతోషంగా మీడియాకు చూపించి, మాట్లాడడమే ఆమె చేసిన తప్ప అని అన్నారు.టీడీపీ, జనసేన రెండు ఆ మహిళపై అసభ్యకరంగా మెసేజ్ లు పెడుతూ వీడియోలు పోస్ట్ చేస్తూ ఎంతో వేధించారని తెలిపారు.మహిళలను గౌరవించే ఈ పుణ్య దేశంలో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం బాధాకరం అన్నారు. ఎవరైతే ఇలాంటి ఘటనలకు పాల్పడి ఆ మహిళ చావుకు కారణమయ్యారో, వాళ్లందరికీ తగ్గిన శిక్ష పడేలా భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు ఆమె తెలిపారు. గీతాంజలి మరణం తో ఇద్దరు బిడ్డలు తల్లిలేని అనాధలుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే గీతాంజలి ఆత్మకు శాంతి కలగాలని కోరుతున్నాను అన్నారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని టీడీపీ, జనసేనలు వారి హద్దుల్లో వారు ఉంటే మంచిదని హితవు పలికారు. మహిళలు అంటే చులకనగా మాట్లాడడం అసభ్యకరంగా మెసేజ్ లు పెట్టడం ఆఖరికి మహిళల ప్రాణాలు తీసే స్థాయికి దిగజారడం దురదృష్టకరం అన్నారు. ఈ ఘటన నేపథ్యంలో రాష్ట్రంలోనే మహిళలు అందరూ ఒక తాటిపై రావాలని ఇలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా వాళ్లను గట్టిగా నిలదీయాలని అన్నారు.

## లోకేష్ వార్డు నెంబర్ గా కూడా గెలవలేడు..

నారా లోకేష్ ఎమ్మెల్యేగా కాదు కదా వార్డ్ మెంబర్ గా కూడా గెలవలేడు అన్నారు. అతను చెప్పే మాటలు కూడా ఎవరైనా సమాధానం ఇస్తారా అంటూ వ్యంగంగా అన్నారు. వాళ్లకు జగనన్నతో పోటీపడే దమ్ము ధైర్యం లేదని అర్థం అయిపోయిందన్నారు. ఎన్నికల్లో గెలవలేము అన్న భయం పట్టుకుంది. కాబట్టి ఎవరు దొరికితే వారితో పొత్తులు పెట్టుకుని సీట్లు పంచుకునే స్థాయికి దిగజారి పోయారని ఎద్దేవ చేశారు. ఈ రాష్ట్రంలో జగనన్న ఒక దమ్మున్న నాయకుడని, ప్రజలకు మంచి చేసే నాయకుడని కొనియాడారు. భగవంతుని ఆశీస్సులతో ప్రజల మద్దతుతో జగనన్న రెండోసారి కూడా సీఎం కాబోతున్నారని జోష్యం చెప్పారు. జగనన్న మళ్లీ సీఎం అయితే ఈ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేస్తూ ప్రజలకు మరింత గొప్పగా సంక్షేమ ఫలాలు అందిస్తారని ఆమె తెలిపారు.



# కోడూరుపాడు పసుపుమయం

- వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి పరిచయ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన కోడూరుపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, గంగి జయరామి రెడ్డి.
- రాయబోయే ఎన్నికల్లో ఎమ్.పి. గా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారిని, నెల్లూరు రూరల్ శాసనసభ్యుడిగా నన్ను గెలిపించండి.
- కోడూరు కమలాకర్ రెడ్డి గురించి మాట్లాడే అర్హత మీకు ఎక్కడ ఉంది ఆదాల ప్రభాకర్ రెడ్డి



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** నెల్లూరు రూరల్ లో మీటింగ్ పెట్టి మరి నన్ను ఆదాల ప్రభాకర్ రెడ్డి తిట్టిస్తున్నారు. అన్ని పైన ఉన్న భగవంతుడు చూసుకుంటాడు. రెండు నెలల్లో కమలాకర్ రెడ్డి పరిస్థితి వేరేలా ఉంటుంది. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి. రాబోయే ఎన్నికల్లో పార్లమెంటు సభ్యులుగా నన్ను, నెల్లూరు రూరల్ శాసనసభ్యులుగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ని ఆశీర్వదించండి. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి. కోడూరు కమలాకర్ రెడ్డి వైసీపీ లో ఉన్నంతకాలం చాలా మంచివాడు. ఈ మధ్య కోడూరుపాడులో ఒక సభ పెట్టి కమలాకర్ రెడ్డి ని తిట్టడానికి, కమలాకర్ రెడ్డి నామస్మరణ చేయటానికి తప్ప దేనికి ఉపయోగపడలేదు ఆ సభ. నెల్లూరు రూరల్ నియోజకవర్గం టీడీపీ ఇంఛార్జి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. రేపటి రోజున నెల్లూరు పార్లమెంటు సభ్యులుగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు గెలిచిన తరువాత నెల్లూరు రూరల్ ని దత్తత తీసుకోండి. నెల్లూరు రూరల్ నియోజకవర్గం టీడీపీ ఇంఛార్జి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. అధికారం చేతిలో ఉందని అధికారపార్టీ నాయకులు ఏ రాళ్లను అయితే పీకేశారో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ అధికారంలోకి వచ్చిన నెల రోజులు లోపలే తీసివేసిన వ్యక్తుల చేతే ఎక్కడ ఉన్న రాళ్లను అక్కడే నాటిస్తా. నెల్లూరు రూరల్ నియోజకవర్గం టీడీపీ ఇంఛార్జి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. పై కార్యక్రమంలో మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ, డిప్యూటీ మేయర్ పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్, టీడీపీ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, కుడుముల చిరంజీవి గౌడ్, గంగి జయరామి రెడ్డి, జావీద్, దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, కంటేపల్లి శీనయ్య, ఒట్టూరు సురేంద్ర యాదవ్, తంబి శ్రీనివాసులు, రామిరెడ్డి జయ్ కుమార్ రెడ్డి, చింతలదానం, మాదవి, చెర్లో సుబ్బా రెడ్డి, అములూరు సుమంత్, అబ్దుల్ జబ్బార్, కల్లూరు మోహన్, తగరపు మల్లి తదితరులు పాల్గొన్నారు.

